Virginia Mason Franciscan Health నైపుణ్యత సంవేదనం లేదా కరుణతో సమ్మిళితం అవుతుంది. మేం ఆరోగ్యవంతమైన కమ్యూనిటీలను రూపొందించడానికి కట్టుబడి ఉన్నాం, మరియు ప్రతివ్యక్తిని గౌరవం, హుందా మరియు నిష్పాక్షికతతో సహా మానవత్వంతో చికిత్స చేయాలనేది విశ్వసిస్తాం. మీరు వీటిని ఆశించవచ్చు:

- **అందరిని సమానంగా చూడటం మరియు సంవేదనాత్మక సంరక్షణ:** మేం అన్ని నేపథ్యాలకు చెందిన వ్యక్తులకు స్వాగతం పలుకుతాం – వారి జాతి, వయస్సు, జాతీయత, పౌరసత్వం, ఆర్థిక స్థితి లేదా నేపథ్యాన్ని పట్టించుకోం. మా నిబద్ధత వివాహ స్థితి, లైంగిక దృక్పథం, మరియు లింగ గుర్తింపు లేదా వ్యక్తీకరణల వరకు విస్తరించబడుతుంది. భరోసాతో ఉండండి, మీరు పరిగణనాత్మక, కారుణ్య సంరక్షణను పొందుతారు.
- **నాణ్యత మరియు భద్రత:** మీ శ్రేయస్సు అనేది మా ప్రాధాన్యతాంశం. మీ చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా మేం సురక్షితమైన, అత్యుత్తమ నాణ్యత కలిగిన సంరక్షణను అందిస్తాం.
- **దయ మరియు మర్యాద:** దయ మరియు మర్యాదపూర్వక సంస్కృతిని పెంపొందించేందుకు మాతో చేతులు కలపమని మేం మిమ్మల్ని అడుగుతాం. మీరు సంరక్షణను అందిస్తున్నా లేదా దానిని పొందుతున్నా, మీరు ఇతరుల పట్ల చూపించే శ్రద్ధ గొప్పగా ప్రశంసించబడుతుంది.
- **గోప్యత ముఖ్యమైనది:** రోగి గోప్యతను సంరక్షించడం అనేది కేవలం చట్టపరమైన ఆవశ్యకత మాత్రమే కాదు, ఇది మేం మీకు ఇచ్చే వాగ్దానం కూడా. గోప్యత పట్ల మా నిబద్ధత అచంచలమైనది ఎందుకంటే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ నమ్మకం, గౌరవం మరియు విచక్షణపై నిర్మించబడుతుందని మేం విశ్వసిస్తాం. కన్సల్టేషన్‌లు, పరీక్షలు మరియు చికిత్సలు జాగ్రత్తగా నిర్వహించబడతాయి మరియు మీ వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుంది.
- **మీ విలువలు మరియు విశ్వాసాలు:** మీ వ్యక్తిగత, సాంస్కృతిక, మరియు ఆధ్యాత్మిక విలువలు మీరు ఎవరనే దానిలో ఒక గణనీయమైన భాగం, మరియు మీ చికిత్సా నిర్ణయాల్లో మేం వాటికి గౌరవం ఇస్తాం. మీ ఆరోగ్య సంరక్షణ నిర్ణయాల్లో మీరు విశ్వసించే ఎవరైనా నిమ్నగం చేసే స్వేచ్ఛ మీకు ఉంటుంది, మరియు మీ ఆసుపత్రి ప్రయాణం గురించి మేం వారికి సమాచారం అందిస్తూ ఉంటాం.
- **నయం అయ్యే వాతావరణం:** ప్రతిఒక్కరి శ్రేయస్సు కొరకు, దయచేసి ఆయుధాలు తీసుకొని రాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం, లేదా మా ఆవశరణలు పొగ/వేపింగ్ వంటి పనులు చేయడకుండా సంయమనం పాటించండి. బెదిరింపులు, హింస, లేదా ఏదైనా అమర్యాదపూర్వక ప్రవర్తనను మేం ఏమాత్రం సహించం. భద్రత మరియు హుందాతనం పట్ల మా నిబద్ధత అన్ని గుర్తింపులు మరియు నేపథ్యాలకు విస్తరించబడుతుంది. అందరికీ సురక్షితమైన మరియు వైద్యం చేసే వాతావరణాన్ని నిర్వహించడానికి మా ఫెసిలిటీ నియమనిబంధనలపట్ల మీ అవగాహన చాలా అవసరం.
- **సర్వీస్ జంతువులు:** మీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు కొరకు మీ సర్వీస్ జంతువుల ప్రాముఖ్యతను మేం గుర్తించాం. మేం పెంపుడు జంతువులకు నివాసాన్ని కల్పించం, మీ పక్కన మీ సర్వీస్ జంతువు ఉంచుకునే మీ హక్కుకు మేం పూర్తిగా మద్దతు ఇస్తాం. మీ సర్వీస్ జంతువు అవసరాల పట్ల మీరు శ్రద్ధ వహించాలని మేం మిమ్మల్ని కోరుతున్నాం, ఎందుకంటే మా సిబ్బందిక వాటికి సంరక్షణ, ఆహారం లేదా వాటి కొరకు ఒక ప్రత్యేక ప్రాంతాన్ని అందించలేరు. ఏవైనా ఆరోగ్య లేదా భద్రత సమస్యలు తలెత్తితే, తగిన ఏర్పాట్లు కనుగొనడానికి మేం మీతో కలిసి పనిచేస్తాం.
- **ఆరోగ్య బాధ్యతలు:** ఆరోగ్య సంరక్షణ ఖర్చులు సంక్లిష్టమైనవి అని మేం అర్థం చేసుకున్నాం, అందుకే మేం మీకు సాయం చేయడానికి ఇక్కడ ఉన్నాం. సాయం కొరకు ఆప్షన్‌లను మీరు అన్వేషించాలని కోరుకున్నట్లయితే, దయచేసి మా ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను 1-888-779-6380 వద్ద లేదా Virginia Mason Medical Center రోగులు కొరకు, 1-800-553-7803ను సంప్రదించండి.

**మీ ఆరోగ్య సంరక్షణ ఎంపికల్లో నిమగ్నంకావడం.**

మీ ఆరోగ్య సంరక్షణ ప్రయాణంలో మీ అభిప్రాయం ముఖ్యమైనది. మీకు స్పష్టమైన, అర్థం చేసుకోగల సమాచారాన్ని అందించడం ద్వారా సాధికారతను కల్పించడాన్ని విశ్వసిస్తాం. ఏవైనా ప్రమాదాలు లేదా దుష్ప్రభావాలతో సహా మీ పరిస్థితి, లభ్యమవుతున్న చికిత్సలు మరియు వారి సంభావ్య ఫలితాలకు సంబంధించిన సమాచారానికి మిమ్మల్ని మార్గదర్శనం చేయించడానికి మీ సంరక్షణ టీమ్ ఇక్కడ ఉంది. మీ ఆరోగ్య లక్ష్యాలకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకోవడంలో మీరు మీరు వివేచనాత్మకంగా మరియు ఆత్మవిశ్వాసంగా భావించేలా చూడటానికి మేం కట్టుబడి ఉన్నాం

మీ సంరక్షణ గురించి ప్రశ్నలు అడగడానికి మరియు చర్చల్లో నిమగ్నం కావడానికి మిమ్మల్ని మేం ప్రోత్సహిస్తాం. అన్నింటిని మించి, మీ గురించి మీకు అత్యుత్తమంగా తెలుసు మరియు మేం మీరు చెప్పేది వినడానికి మరియు సహకారం అందించడానికి ఇక్కడ ఉన్నాం.

- **ఓపెన్ కమ్యూనికేషన్:** మీ సంరక్షణ బృందంతో కచ్చితమైన మరియు తాజా ఆరోగ్య సమాచారాన్ని పంచుకోవడం మీకు మరింత మెరుగ్గా సేవలందించడంలో మాకు సాయపడుతుంది. మీ పరిస్థితిలో ఏవైనా మార్పులు ఉన్నట్లయితే దయచేసి మాకు తెలియజేయండి.
- **ముందస్తు ఆదేశాలు:** మీ భవిష్యత్తు సంరక్షణ గురించి మీ ఆకాంక్షలను మాకు తెలియజేయండి. మీ ముందస్తు ఆదేశానలు తెలియజేయడం ద్వారా, మా ప్రాధాన్యతలను గౌరవించేలా చూడటానికి దోహదపడుతుంది.
- **మీ సమ్మతి ముఖ్యం:** ఏదైనా ప్రక్రియకు సమ్మతిని తెలియజేయడం, రద్దు చేయడం, లేదా అనుమతిని ఉపసంహరించుకోవడంతో సహా మీ చికిత్స ఎంపికలపై మీకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ స్వయంప్రతిపత్తి జీవితాంతం మరియు ప్రాణాధార చికిత్సలకు, అలాగే కణజాలం మరియు అవయవ దానం వంటి ఉదారమైన చర్యకు విస్తరిస్తుంది.

రుజువు కాపీ
చెల్లుబాటు అయ్యే మెడికల్ రికార్డు కాదు



596491

Virginia Mason Franciscan Health

**మీ ప్రయాణం, మీ నిర్ణయాలు**

**మీ ఆరోగ్య సంరక్షణను అర్థం చేసుకోవడం**

**హక్కులు మరియు బాధ్యతలు**

రోగి సమాచారం

596491 - (10/07/24)

ఫార్మ్స్ కమిటీ ఆమోదించినది: 09/06/24

**కమ్యూనికేషన్ మీ కొరకు ప్రత్యేకించబడింది**

మీ సౌకర్యం మరియు ఆత్మవిశ్వాసం కొరకు స్పష్టమైన కమ్యూనికేషన్ కీలకం అని మేం అర్థం చేసుకున్నాం. మీకు ఏవైనా ప్రత్యేక ఆవశ్యకతలు ఉన్నట్లయితే, మీ ఆరోగ్య సంరక్షణ టీమ్‌కు సమాచారం అందించడానికి సందేహించవద్దు. మీకు సాయం చేయడానికి మరియు మద్దతు ఇవ్వడానికి మేం ఇక్కడ ఉన్నాం. మీ అవసరాలను తీర్చడానికి, మీకు ఎలాంటి ఖర్చు లేకుండా మేం పలు కమ్యూనికేషన్ సర్వీసులను అందిస్తాం.

- మాట్లాడే మరియు సైన్ భాషల **కొరకు అర్హత కలిగిన మెడికల్ ఇంటర్‌ప్రెటీటర్లు**
- అనువాదం, ఆవర్థనాలు, పెద్ద ఫాంట్, ఆడియో, మరియు ఎలక్ట్రానిక్ ఫార్మెట్‌లు **వంటి యాక్సెస్ చేసుకోగల సమాచార వనరులు**
- హియరింగ్ విజన్, స్పీచ్, లేదా శారీరకంగా ఇబ్బందిని ఎదుర్కొనే వారికి **అనుబంధ ఉపకరణాలు మరియు సర్వీసులు**

**మీ సందర్శకులను ఎంచుకోండి**

మీరు ఎంచుకున్న సందర్శకులను మీ సంరక్షణ ప్రయాణంలో భాగం కావడానికి మేము స్వాగతిస్తున్నాము, ఎందుకంటే వారి ఉనికి మీ రికవరీ మరియు శ్రేయస్సుకు అమూల్యమైనది. ఎవరు మిమ్మల్ని సందర్శించవచ్చు అనే దానిలో మీకు స్వతంత్రత ఉంటుంది. వయస్సు, జాతి, జాతీయత, రంగు, ఆవిర్భావం, సాంస్కృతిక నేపథ్యం, మతం, లింగ గుర్తింపు, లైంగిక దృక్పథం, వైకల్యత, పౌరసత్వం, భాష, లేదా ఇమిగ్రేషన్ స్థితి ఆధారంగా ఎలాంటి పరిమితులు లేకుండా మీ ఎంపికలను గౌరవిస్తాం.

- **మీ మద్దతుకు కేటాయించడం:** మీ సందర్శనల హక్కులను నిర్వహించడానికి మీరు సందర్శకులను కేటాయించవచ్చు మరియు సపోర్ట్ వ్యక్తిని నియమించవచ్చు.  వైద్య నిర్ణయాలు తీసుకోవడం ఒక ప్రత్యేక విషయంగా ఉన్నప్పటికీ, మీ నియమించిన సందర్శకులు తక్షణ కుటుంబ సభ్యుల మాదిరిగానే యాక్సెస్‌ను ఆస్వాదిస్తారు.
- **సందర్శకుల ప్రవర్తన:** సందర్శకులు అందరూ అవే భద్రత మరియు మర్యాద ప్రమాణాలను పాటించాలని మేం ఆశిస్తాం. మా ఆవరణ లోపల ఏవైనా బెదిరింపులు, హింస, లేదా అమర్యాదపూర్వకంగా వ్యవహరించడం వంటివి అనుమతించబడవు.
- **సందర్శనల చెక్ ఇన్ మరియు మార్గదర్శకాలు:** అందరికి సురక్షితమైన వాతావరణం ఉండేలా చూడటానికి సందరశకులు ప్రతిరోజూ మాప్రవేశాల వద్ద చెక్ ఇన్ చేయాలని కోరవచ్చు. అప్పుడప్పుడు, ప్రతిఒక్కరి హక్కులు మరియు భద్రతను కాపాడేందుకు మేం సందర్శనల పరిమితులను ఏర్పరచవచ్చు.
- **సందర్శకుడికి సాయం మరియు ఎమర్జెనీ ఎయిడ్:** వైద్య సహాయం అవసరమైన సందర్శకులు తమ సందర్శన సమయంలో విరామం లేకుండా సహాయపడటానికి ఎస్కార్ట్  తీసుకురావాలి. సందర్శకులకు మెడికల్ ఎయిడ్ అందించడానకి మా సిబ్బంది బాధ్యత వహించనప్పటికీ, అత్యవసర పరిస్థితులకు ప్రతిస్పందించేందుకు మేం పూర్తిగా సిద్ధమయ్యాం.

**మీ ఫీడ్‌బ్యాక్ విలువైనది.**

మేం మీ ఫీడ్‌బ్యాక్‌కు విలువిస్తాం మరియు మీ ఆందోళనలను తీవ్రంగా తీసుకుంటాం. మీ సంరక్షణకు గురించి మీకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే, వాటి గురించి గళం విప్పడం వల్ల మీరు పొందే సర్వీస్ నాణ్యత ఎన్నడూ ప్రభావితం కాదని దయచేసి గమనించండి. మీరు ఎంచుకున్న ఫెసిలిటీ వద్ద ఏ సమయంలోనైనా మీరు అధికారికంగా మనోవేదను సబ్మిట్ చేయవచ్చు, మేం దానికి ఆలోచనాత్మక రాతపూర్వక ప్రతిస్పందన అందిస్తాం. మీరు బాహ్య ఏజెన్సీలను సంప్రదించాలని  అనుకున్నట్లయితే, మీ సౌకర్యం కొరకు ఇక్కడ కొన్ని కాంటాక్ట్‌లు ఇవ్వబడ్డాయి:

**Washington Department of Health ఫిర్యాదు లైన్: 1-800-633-6828**

**The Joint Commission Office of Quality Monitoring: 1-800-994-6610**

**సమాచారం అందుకున్నట్లుగా ధృవీకరణ**

నాఆరోగ్య సంరక్షణ హక్కులు మరియు బాధ్యతలను అందుకున్నాను మరియు ధృవీకరిస్తున్నాను.

ఈ సమాచారాన్ని Virginia Mason Franciscan Health వెబ్‌సైట్‌లో కూడా కనుగొనవచ్చు అని నేను అర్థం చేసుకున్నాను.

https://www.vmfh.org/patient-and-visitor-information/patient-information/patient-rights-responsibilities

| | | |
|---|---|---|
| ______________________ | ____/____/____ | __________ |
| రోగి సంతకం (లేదా చట్టపరమైన ప్రతినిధి) | తేదీ | సమయం |
| ______________________ | ____/____/____ | __________ |
| సాక్షి | తేదీ | సమయం |

రుజువు కాపి చెల్లుబాటు అయ్యే మెడికల్ రికార్డు కాదు



Virginia Mason Franciscan Health

**మీ ప్రయాణం, మీ నిర్ణయాలు**

**మీ ఆరోగ్య సంరక్షణను అర్థం చేసుకోవడం**

**హక్కులు మరియు బాధ్యతలు**

రోగి సమాచారం

596491 - (10/07/24)

ఫార్మ్స్ కమిటీ ఆమోదించినది: 09/06/24